ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.07.2024 సమయం: 13.10 గంటలు

## ముఖ్యాంశాలు

1. రానున్న 90 రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
2. ఆగస్టు 2వ తేదీ లోగా కాళేశ్వరం పంపులను ప్రారంభించి రైతులకు నీరంధించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు ప్రభుత్వాన్ని కోరారు.
3. ఈ రోజు కార్గిల్ విజయ్ దివాస్ ను రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు కూడా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

--------------------------

**CM**

రానున్న 90రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 8 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగాలు భర్తి చేసి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్ధిష్ట కార్యాచరణ

ప్రకటించబోతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ యువత ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యా, ఉపాధి, సాగునీటి రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

**shankar**

----------------------------

**KTR**

ఆగస్టు 2వ తేదీ లోగా కాళేశ్వరం పంపులను ప్రారంభించి రైతులకు నీరందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో వేలాది మంది రైతులతో కలిసి తామే పంపులను ప్రారంబిస్తామని అన్నారు. పార్టీ ప్రతినిధులతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టడం వల్ల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కన్నెపల్లి పంప్ హౌజ్, మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేసేందుకే తాము కాళేశ్వరం సందర్శించడం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు.

**Desk**

-----------------------------

**Harish rao**

రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా రుణ మాఫీని అమలు చేయడంతో రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా చేశారు. దాదాపు ఏడు నెలల వడ్డీ చెల్లించాకే , రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వమే వడ్డీని భరించాలని, రైతుల నుంచి వసూలు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**Desk**

-------------------------

**Nalgonda**

రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు 800 కోట్ల రూపాయలు కేటాయించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) నిర్మాణానికి, నిర్మాణాలు చివరి దశలో ఉన్న ఉదయసముద్రం, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టుల పనులు పూర్తి చేయడానికి ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి 300 కోట్లు, నాగర్జున సాగర్ పరిధిలోని ఎత్తిపోతల పథకాలకు మరో 500ల కోట్ల రూపాయలు కేటాయించారు. నాగా ర్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణకు 96.07 కోట్లను, మూసీ ప్రాజెక్టు నిర్వహణకు 64 కోట్ల రూపాయలను కేటాయించారు.

**PTC**

---------------------------------

**క్రీడలు**

రాష్ట్ర బడ్జెట్ లో క్రీడలకు గణనీయంగా కేటాయింపులు చేసినందుకు తెలంగాణ క్రీడా సమాజం హర్షం వ్యక్తం చేస్తోందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ K శివసేనారెడ్డి చెప్పారు. ఈరోజు హైదరాబాద్ లోని LB స్టేడియంలో క్రీడాకారులు క్రీడాభిమానులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బడ్జెట్లో క్రీడలకు పెద్దపీట వేసి, క్రీడల ప్రోత్సాహానికి 326 కోట్ల రూపాయిల బడ్జెట్ కేటాయించడం పై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ తో అన్ని క్రీడా విభాగాల్లో అభివృద్ధి సాధించేలా కృషి చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

**MSL**

----------------------------

**బీఎస్ఎస్ఎల్**

ఖమ్మం జిల్లా మధిరలో బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ వైఫై సేవలను ఖమ్మం డిప్యూటీ జనరల్ మేనేజర్ డి. నివాసరావు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కనెక్షన్ తీసుకున్న వారికి 3 వేల రూపాయల విలువైన మోడెం ఉచితంగా అందచేస్తామని చెప్పారు. కాగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 436 టవర్ల ద్వారా వచ్చేనెల 15 నుంచి 4జీ సేవలు మొదలవుతాయని, ఇతర నెట్వర్క్ లు పనిచేయని మారుమూల ప్రాంతాల్లోనూ బీఎస్ఎన్ఎల్ సేవలందేలా 47 టవర్లు ఏర్పాటుచేస్తున్నట్లు డీజీఎం చెప్పారు.

**PTC**

---------------------

**kargil vijay diwas**

ఈరోజు కార్గిల్ దివాస్ ను రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్రు. సికింద్రాహాద్ లోని కార్గిల్ స్మారక స్థూపం వద్ద పలువురు ఆర్మీ అదికారులు, పౌరులు అమరవీలకు నివాళులర్పించారు.

**DESK**

----------------------------

**PM- kargil vijay diwas**

కార్గిల్ దివాస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ యుద్ద వీరులకు నివాళి అర్పించారు. లద్దాక్ లోని కార్గిల్ వార్ మెమోరియల్ ను సందర్శించి వీర జవాన్ల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్చం ఉంచారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడారు. ఎంతో మంది త్యాగాలతో కార్గిల్ యుద్దాన్ని గెలిచామన్నారు.

**Desk**

----------------------------

**Manchiryala**

కార్గిల్ దివాస్ ను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిజెపి యువమోర్చా ఆధ్వర్యన నిన్న రాత్రి కాగడాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరులైన సైనికులకు నివాళులర్పించారు . కార్యక్రమంలో బిజెపి యువమోర్చా

రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ మాట్లాడారు. యుద్ధంలో వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన సైనికులను దేశం ఎల్లప్పుడూ స్మరించుకుంటుందన్నారు.

**PTC**

----------------------

**SIRCILLA**

కార్గిల్ 25వ విజయ్ దివస్ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించి అమర జవాన్లకు నివాళులు అర్పించారు. భారత సైనికుల పరాక్రమం స్ఫూర్తిదాయకం అని అన్నారు. వారి త్యాగాలను నిత్యం స్మరించుకుంటామని అంటూ యుద్ధం లో మరణించిన వీర సైనికుల కు క్రొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు.

**PTC**

-------------------------

**Siddipet**

కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా ట్రస్మా ఆధ్వర్యంలో సిద్దిపేటలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిద్దిపేటలోని పలు ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి మాట్లాడారు. 25 సంవత్సరాల క్రితం భారతదేశ రక్షణ కోసం వీరోచితంగా పోరాడిన కార్గిల్ అమర జవాన్ లను తలుచుకుంటూ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు.

**PTC**

------------------------------

**Asifabad**

కార్గిల్ దివాస్ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గత రాత్రి కాగడాల ర్యాలీ నిర్వహించారు. బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుచిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాగడాల ర్యాలీలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, జాతీయ కోఆర్డినేటర్ అనూష్ యాదవ్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్నాక విజయ్ లు పాల్గొన్నారు.

**PTC**

------------------------------

**SIDDIPET**

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించడం అత్యంత కీలకం అని సిద్దిపేట జిల్లా అదరపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**PTC**

------------------------------------

**Olympic emblem**

పారిస్ వేదికగా విశ్వక్రీడలు ఈ రోజు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సెయిన్ నది ఒడ్డున భారీ స్థాయిలో ఏర్పాట్లు జరిగాయి. 1924 ఒలింపిక్ క్రీడలు ప్రారంభమైన సంవత్సరం కనుక

పారిస్ ఒలింపిక్ క్రీడలు శతాబ్ది వేడుకలను జరుపుకోవడం విశేషం. పారిస్ 2024 ఒలింపిక్ పథకాలను ఈఫిల్ టవర్ వాస్తవ రూపాన్ని ప్రతిభింబించే విధంగా రూపకల్పన చేశారు. కాగా పారిస్ ఒలింపిక్ క్రీడలు ప్రారంభం కావడానికి ఒకరోజు ముందే అంటే నిన్న భారత్ శుభారంభం చేసింది. మహిళల విలువిద్య బృందం విభాగంలో భారత జట్టు నాలుగో స్థానంలో నిలిచి క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించింది. ఈ విభాగంలో భారత జట్టు 1983 పాయింట్లు సాధించింది.

**Desk**

-----------------------------------

**RAINS**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు కూడా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ తో సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గత నాలుగు రోజులుగా ముసురు కొనసాగుతునే ఉందని పేర్కొంది. అక్కడక్కడ ఓ మోస్తారు వర్షం కరిసే అవకాశం ఉందని తెలిపింది.

**PN**

---------------------------------------

**Warangal**

వరంగల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. పరిస్థితిని కలెక్టర్ సత్య శారధ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న

చింతనెక్కొండ చెరువు మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, కుంటల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**PTC**

------------------------------